
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-11-2025,బుధవారం

## రిపబ్లిక్‌డే నాడు దేశాన్ని కుదిపేయాలన్న టెర్రర్ ప్లాన్!



**న్యూఢిల్లీ, నవంబర్12:** ఫరీదాబాద్ ఉగ్రవాద మాడ్యూల్ కేసు విచారణలో కీలక మలుపు తిరిగింది. దర్యాప్తు సంస్థల విచారణలో అరెస్టయిన ప్రధాన నిందితులు డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనాయీ మరియు ఉమర్ షాకింగ్ వివరాలు బయటపెట్టారు. వారిద్దరూ విచారణలో చేసిన అంగీకార ప్రకారం, 2026 జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా, అలాగే దీపావళి పండుగల సమయంలో ఢిల్లీలో భారీ పేలుళ్లను జరపాలని ప్రణాళిక రచించినట్లు వెల్లడించారు. దేశంలో భయాందోళన వాతావరణం సృష్టించడం తమప్రధాన ఉద్దేశమని కూడా అంగీకరించారు. అంతేకాకుండా, తమ ముఠా సభ్యులు పేలుడు పదార్థాలు, ఏకే47 రైఫిల్స్, పిస్టల్స్, మందుగుండు సామగ్రి వంటి ఆయుధాలను వివిధ ప్రాంతాల్లో నిల్వ చేసినట్లు కూడా విచారణలో బయటపెట్టారు. దర్యాప్తు అధికారులు చెబుతున్న వివరాల ప్రకారం, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లోని ఒక రహస్య ప్రదేశంలో ట్రయల్ బ్లాస్ట్ కూడా నిర్వహించినట్లు నిందితులు అంగీకరించారు. ఇంకా, గత ఆరు నెలల్లో అనేకసార్లు ఎర్రకోట ప్రాంతంలో రెక్కీ చేసినట్లు కూడా వెల్లడించారు. ఈ వివరాలన్నీ వెలుగులోకి రావడంతో, దర్యాప్తు సంస్థలు కేసు దిశను మరింత గంభీరంగా తీసుకున్నాయి. దర్యాప్తు దిశగా సేకరించిన ఆధారాలు ఈ పేలుడు యాదృచ్ఛికం కాదని, పక్కా ప్రణాళిక ప్రకారమే జరిగిందని సూచిస్తున్నాయి. ట్రాఫిక్ సిగ్నల్ సమీపంలో నెమ్మదిగా వెళుతున్న ఐ20 కారులో అమ్మోనియం నైట్రేట్, ఇంధనం, డిటోనేటర్లను ఉపయోగించి పేలుడు జరిపినట్లు అనుమానిస్తున్నారు. కారు నడిపిన వ్యక్తి మాస్క్ ధరించి ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజ్‌లో కనిపించడం కూడా ఉగ్ర కుట్రకు మరింత బలం చేకూరుస్తోంది. ఎర్రకోట >>2

## ఢిల్లీ పేలుడు దర్యాప్తుపై అమిత్ షా కీలక భేటీ



**న్యూఢిల్లీ, నవంబర్ 01:** ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఉన్నత స్థాయి భేటీ నిర్వహించారు. తన కార్యాలయంలో (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ), (ఇంటెలిజెన్స్ బ్యూరో) చీఫ్‌లతో సమావేశమై దర్యాప్తు పురోగతిపై సమగ్ర వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేలుడు వెనుక ఉన్న కుట్రలపై స్పష్టతకు దర్యాప్తు బృందాలకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం. సాయంత్రం మరోసారి రివ్యూ మీటింగ్ మధ్యాహ్న భేటీ అనంతరం, సాయంత్రం మరోసారి కీలక సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో కేంద్ర భద్రతా సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొననున్నారు. ఫరీదాబాద్‌ఢిల్లీ లింక్‌పై దర్యాప్తు వేగం పేలుడు ఘటనకు సంబంధించి ఫరీదాబాద్‌ఢిల్లీ లింక్ కోణంలో అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసినట్లు సమాచారం. దర్యాప్తు విస్తృతంగా కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. పహల్గాం మారణహోమం తర్వాత మొదటి స్పందన పహల్గాం మారణహోమం తర్వాత ఇది మోదీ చేసిన మొదటి పెద్ద స్పందన. ఆయన ఇంగ్లీష్‌లో మాట్లాడుతూ ముష్కరులకు గట్టి హెచ్చరిక, ప్రపంచ దేశాలకు భారత్ ఉగ్రవాదాన్ని తట్టుకోదనే స్పష్టమైన మెసేజ్ పంపారు. ఢిల్లీ పేలుడు నేపథ్యంలో దేశవ్యాప్తంగా భద్రతా చర్యలు మరింత బలపరిచారు. ఇంటెలిజెన్స్ సంస్థలు సున్నిత ప్రాంతాల్లో కఠిన పర్యవేక్షణ చేపట్టగా, సరిహద్దు రాష్ట్రాల్లోనూ గస్తీ పెంచారు.

## భూటాన్ నాలుగో రాజుతో ప్రధాని మోదీ భేటీ



**న్యూఢిల్లీ, నవంబర్ 12:** ప్రధాని నరేంద్ర మోదీ తన రెండ్రోజుల భూటాన్ పర్యటనను విజయవంతంగా ముగించారు. ఈపర్యటన భారత్‌యొక్క నైబర్‌హుడ్ ఫస్ట్‌విధానానికి మరో నిదర్శనంగా నిలిచింది. భూటాన్‌తో ఉన్న స్నేహపూర్వక, వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపర్చడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని విదేశాంగ వర్గాలు వెల్లడించాయి. అంతకుముందు మంగళవారం ప్రధాని మోదీ, భూటాన్ ప్రస్తుత రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గ్యేల్ వాంగ్‌చుక్‌తో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. ఇంధనం, కనెక్టివిటీ, సాంకేతికత, రక్షణ, భద్రత వంటి పలు కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై ఇరువురు నేతలు సమీక్షించారు. చర్చల అనంతరం భారత్‌భూటాన్ భాగస్వామ్యంతో నిర్మించిన 1020 మెగావాట్ల పునత్‌సాంగ్‌చ జల విద్యుత్ ప్రాజెక్టును ఇద్దరు నేతలు కలిసి ప్రారంభించారు. ఇది ఇరు దేశాల మధ్య ఇంధన రంగంలో బలపడుతున్న బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సమావేశంపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "భూటాన్ రాజుతో సమావేశం చాలా ఫలప్రదంగా జరిగింది. ఇరు దేశాల మధ్య ఉన్న అన్ని అంశాలపై చర్చించాం. భూటాన్ అభివృద్ధి ప్రయాణంలో భారత్ ఒక కీలక భాగస్వామి కావడం మాకు గర్వకారణం"అని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక బంధాలకు కూడా పెద్దపీట వేశారు. భూటాన్ నాలుగో రాజు జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్ 70వ జన్మదిన వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. అలాగే థింపులోని తాషిచోడ్‌జాంగ్‌లో గౌతమ బుద్ధుడి పవిత్ర అవశేషాలను >>2

## 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనేందుకు సిద్ధం



**చింతలపూడి/ఏలూరు, నవంబర్ 12:** ప్రభాతవార్త ధాన్యం అందించిన గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. చింతలపూడిలో మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత సంవత్సరం 12 వేల 500 కోట్ల రూపాయల విలువైన 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసి, 48 గంటల లోగానే రైతుల ఖాతాకు నగదు జమచేశామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇందుకోసం 16వేల మంది సిబ్బందిని నియమించామన్నారు. చింతలపూడిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి మనోహర్ ప్రారంభం ఉదయం 10 గంటలలోపు మిల్లర్ కు ధాన్యం తరలిస్తే, అదేరోజు మధ్యాహ్నం మూడు గంటలలోపు రైతుల ఖాతాకు ధాన్యం సొమ్ము జమచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు ప్రభృతులు పాల్గొన్నారు. పోతేపల్లిలో 208 రూపాయలతో ఏర్పాటుకానున్న గోద్రేజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ను పనులను మంగళవారం ముఖ్యమంత్రి వర్చ్యు వల్గా శంఖుస్థాపన చేయగా, ద్వారకా తిరుమల మండలం సిహెచ్. పోతేపల్లిలో గోద్రేజ్‌ఆగ్రోవెట్ పరిశ్రమకు మంగళవారం రాష్ట్ర జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ శంఖుస్థాపన చేశారు.

## త్వరలో రూ.10వేల పరిహారం: తుమ్మల



**హైదరాబాద్, నవంబర్12:** తెలంగాణ రాష్ట్రంలో మొంథా తుఫాన్ రైతుల జీవితాల్లో తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. భారీ వర్షాలు, గాలివానలతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ సమగ్ర నివేదికను సిద్ధం చేసింది. ఆ నివేదిక ప్రకారం మొత్తం 1,17,000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు స్పష్టమైంది. రైతులు భారీగా ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్న పరిస్థితిలో ప్రభుత్వం వారికి అండగా నిలవాలని సంకల్పించింది. అత్యధికంగా నాగర్ కర్నూల్‌లో 23,580, వరంగల్‌లో 19,736 ఎకరాల నష్టం వాటిల్లినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరద నష్టంపై అంచనాకు కేంద్ర బృందాన్ని పర్యటించమని కోరామన్నారు. దెబ్బతిన్న పంటలకు త్వరలోనే ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు.

## సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఫలితాలు విడుదల



**న్యూఢిల్లీ, నవంబర్ 12:** యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ సివిల్‌సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామినేషన్ -2024 ఫలితాలను ప్రకటించింది. ఈ పరీక్షలు గత ఆగస్టు 22 నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడిన విషయం తెలిసిందే. తాజాగా విడుదలైన ఫలితాల ప్రకారం, మొత్తం 2,736 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించారు. పర్సనాలిటీ టెస్ట్ ద్వారా తుది ఎంపికమెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తదుపరి దశలో పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కి హాజరుకావాల్సి ఉంటుంది. ఈపరీక్షలు డిసెంబర్ చివరి వారంలో లేదా జనవరి ప్రారంభంలో నిర్వహించే అవకాశం ఉంది. ఇంటర్వ్యూలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులకు సహా పలు కేటగిరీల సెంట్రల్ సర్వీసెస్లో నియామకాలు కేటాయించ బడతాయి. ఫలితాలు ర్యాంక్ వివరాలు అధికారిక వెబ్‌సైట్లలోఎంపికైన అభ్యర్థుల పేర్లు, రోల్ నంబర్లు, ర్యాంక్ వివరాల ను యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు ఈ క్రింది లింక్‌ల ద్వారా ఫలితాలను పరిశీలించవచ్చు: తుది ఫలితాలు ఏప్రిల్‌లో పర్సనాలిటీ టెస్ట్ పూర్తయ్యిన తర్వాత యూపీఎస్సీ తుది ఫలితాలను ప్రకటిస్తుంది. ఆఫలితాల >>2

## పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్ ఓపెన్



**తూర్పుగోదావరి జిల్లా, నవంబర్12:** నవంబరు ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ కలిసి ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్ తనిఖీలు చేట్టారు. ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఐజి అశోక్ కుమార్ మీడియాతో చిన్న పిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడితే రౌడీ షీట్లు ఓపెన్ చేస్తా మని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విక్రయించే వారిపై, సాగు చేసే వారిపై ప్రత్యేక నిఘా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియాలో వేధింపులు తదితరి అంశాల పై బాల బాలికలకు శక్తి టీంలతోపాటు స్థానిక ఎస్సైలతో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. పెద్దాపురం డీఎస్పి శ్రీహరి రాజు స్థానిక ఎస్సైలతో ప్రత్యేక చర్యలు చేపట్టుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు, ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడుపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు గతేడాది కంటే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య తగ్గింది అని ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ తెలిపారు. జగ్గంపేట సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీస్ సంక్షేమ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రోడ్ ప్రమాదాలను విధంగా రాత్రి సమయాల్లో ప్రయాణించే లారీ డ్రైవర్లను చల్లటి నీళ్లతో ముఖాలు కడుక్కోవాలని, కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవాలని అవగాహన తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజ్ జగ్గంపేటసీఐ వైఆర్కేశ్రీనివాస్, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి ఎస్సైలు రఘునాథరావు, శివనాగబాబు, సతీష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు. అరికట్టడానికి తమ వంతు సహాయక చర్యలు చేపడుతున్నా మన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు 12.99 కోట్ల సాయం




**హైదరాబాద్, నవంబర్12:** మొంథా తుఫాను ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు తక్షణ సాయం అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల్లో దెబ్బతిన్న 8,662 ఇళ్లకు రూ.15,000 చొప్పున సహాయం అందిస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు. వీరికి తక్షణ సాయంగా ప్రభుత్వం మొత్తం రూ.12.99 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా బాధిత కుటుంబాల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. తుఫాను ప్రభావం, మృతుల సంఖ్య అక్టోబర్ 27 నుంచి 30 వరకు వరుసగా నాలుగురోజులు రాష్ట్రంలోని 16జిల్లాల్లో వరంగల్, హన్మకొండ, వికారాబాద్, వనపర్తి, రంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, ములుగు, మహబూబాబాద్, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ భారీ వర్షాలు కురిశాయి. ఈభీకర వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 16మందిమృతిచెందగా, వేలాది ఎకరాల్లో చేతికొచ్చిన పంటలు దెబ్బతిన్నాయి. రహదారులకు భారీనష్టం మొంథా తుఫాను కారణంగా 14 జిల్లాల్లో రోడ్లు, భవనాల శాఖ భారీ నష్టాన్ని గుర్తించింది. మొత్తం 334 ప్రాంతాల్లోని 230.41 కిలోమీటర్ల రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నష్టంవివరాలు:201 రహదారులపై వర్షపు నీరుపొంగిపొర్లగా, 8 రోడ్లకు పగుళ్లు వచ్చాయి. 61 చోట్ల కల్వర్టులు దెబ్బతిన్నాయి. పునరుద్ధరణ:156 ప్రాంతాల్లో రాకపోకలు ఆగిపోగా, అధికారులు వాటిని వేగంగా పునరుద్ధరించారు. జిల్లా కలెక్టర్లు పంపించిన ప్రాథమిక నివేదికల ఆధారంగా ప్రభుత్వం ఈ తక్షణ సాయాన్ని >>2

## జాతీయ జల అవార్డుల్లో తెలంగాణకు దేశంలో ఫస్ట్ ర్యాంక్




**హైదరాబాద్, నవంబర్12:** జాతీయ జలఅవార్డులు-2024లోతెలంగాణరాష్ట్రం జల్ సంచయ్ జన్ భాగీదారీ (ప్రజలభాగస్వామ్యంతో నీటి సంరక్షణ)విభాగంలో దేశవ్యాప్తంగా ఫస్ట్‌ర్యాంక్ సాధించి ఘనత సాధించింది. రాష్ట్రంలోఅమలు చేసిన వివిధ నీటి సంరక్షణ కార్యక్రమాలు, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి నిల్వ ప్రాజెక్టులు, రీచార్జ్ నిర్మాణాలు ఈ విజయానికి ప్రధాన కారణమని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 5.20 లక్షల పనులతో సుస్థిర నీటి వనరుల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం జల సంరక్షణకు ప్రజలను భాగస్వామ్యంగా చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 5,20,362 పనులను విజయవంతంగా పూర్తి చేసింది. వీటిలో చెరువుల లోతు పెంపు, చెక్‌డ్యాంల నిర్మాణం, రీచార్జ్ పిట్‌లు, వర్షపు నీటి నిల్వ ట్యాంకులు, పంటల మైక్రో ఇరిగేషన్ వ్యవస్థలు ఉన్నాయి. ఈ చర్యలు రాష్ట్రంలో భూగర్భజల స్థాయిలను గణనీయంగా పెంచినట్లు నివేదికలో పేర్కొనబడింది. జిల్లాల స్థాయిలో అద్భుత ప్రదర్శనఈవిజయానికి జిల్లాల స్థాయి అధికారులకృషి, గ్రామస్థాయి కమిటీల భాగస్వామ్యం కీలకంగా నిలిచింది. ఆదిలాబాద్, నల్గొండ, మంచిర్యాల జిల్లాలు అత్యుత్తమ పనితీరు కనబర్చాయి. ప్రతి జిల్లాకు రూ.2 కోట్ల నగదు బహుమతి ఇవ్వనున్నారు. జిల్లా స్థాయిలో ప్రజలతో కలిసి అమలు చేసిన ప్రాజెక్టులు నీటి వనరులపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపుతున్నాయి. >>2



## బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి..

**న్యూఢిల్లీ, నవంబర్12:** దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. వచ్చే నెలలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై అంచనాల నేపథ్యంలో బంగారం ధరల్లో కొత్త ఊపు కనిపించింది. ముంబైలో 24 క్యారెట్ బంగారంధర10 గ్రాములకు1,25,850 ,22 క్యారెట్ బంగారం ధర 1,15,360 వద్ద నమోదైంది. ఈ రేట్లలో మరియు మేకింగ్ ఛార్జీలుకలిపి లేవు. వెండి ధరకిలోకు 1,60,100 వద్ద ఉంది. ఫ్యూచర్స్ మార్కెట్‌లో ధరల మార్పులో డిసెంబర్ 5 కాంట్రాక్టుల కోసం బంగారంధర 0.34పెరిగి 1,24,340 (10గ్రా) వద్ద ట్రేడ్ అవుతుండగా, వెండి ధర 0.67 పెరిగి 1,55,725 (కిలో) వద్ద ఉంది. నిపుణుల అభిప్రాయం (12/11/25) మేహతా ఎక్విటీస్ ఉపాధ్యక్షుడు రాహుల్ కలంత్రే >>2

## రిపబ్లిక్‌డే నాడు దేశాన్ని కుదిపేయాలన్న టెర్రర్ ప్లాన్!

>> మెట్రో స్టేషన్ చుట్టుపక్కల ఉన్న అన్ని కెమెరాల ఫుటేజీలను ఎన్ఐఏ పరిశీలిస్తోంది. ఈ పేలుడుకు ముందు ఆ కారు మూడు గంటలపాటు సమీపంలోని పార్కింగ్ ప్రాంతంలో నిలిపి ఉందని సమాచారం. దర్యాగంజ్, పహార్‌గంజ్ పరిసర హోటళ్లు, లాడ్జ్‌లలో విస్తృత సోదాలు నిర్వహించాయి. ఉమర్ నబీ వ్యక్తిత్వం, నేపథ్యం కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. పుల్వామా జిల్లా లేత్‌పొరాకు చెందిన ఈ యువ వైద్యుడు అల్ ఫలాహ్ యూనివర్సిటీతో సంబంధం కలిగి ఉన్నాడు. ఫరీదాబాద్‌లో అరెస్టయిన ఇతర డాక్టర్ల మాదిరిగానే ఉమర్ కూడా పోలీసులకు దొరికిపోతాననే భయంతో ఆత్మాహుతి దాడికి పాల్పడి ఉంటాడని అధికారులు భావిస్తున్నారు. అయితే ఉమర్ కుటుంబ సభ్యులు మాత్రం ఆయన అలాంటి వ్యక్తి కాదని స్పష్టం చేస్తున్నారు. చిన్నప్పటి నుంచీ చదువుపైనే దృష్టి పెట్టిన మృదువైన స్వభావం ఉన్న యువకుడు అని చెబుతున్నారు. ఈ ఘటన ఉగ్రవాదం కొత్తరూపంలో ముసుగెత్తుతోందని నిఘా సంస్థలు హెచ్చరిస్తున్నాయి. వైద్యవృత్తి ముసుగులో ఉన్న వైట్ కాలర్ ఉగ్ర మాడ్యూల్‌లను దేశవ్యాప్తంగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని భద్రతా నిపుణులు సూచిస్తున్నారు.

## సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఫలితాలు విడుదల

>> ఆధారంగా అభ్యర్థులు తమ సర్వీస్ ప్రాధాన్యత ప్రకారం నియామకాలు పొందుతారు. సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ దేశంలో అత్యంత కఠినమైన, ప్రతిష్ఠాత్మకమైన పరీక్షలలో ఒకటి. ప్రతి సంవత్సరం లక్షలాది మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరవుతారు. ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ ఈ మూడు దశల్లో అద్భుత ప్రతిభ కనబరిచినవారే తుది ఎంపిక అవుతారు.

## బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి..

>> మాట్లాడుతూ, బంగారం, వెండి మార్కెట్‌లో ఈ వారం బలమైన ఊపులు కనిపిస్తున్నాయి. ప్రారంభ కొనుగోళ్లు ధరలను పెంచినా, తర్వాత ప్రాఫిట్ బుకింగ్ కారణంగా కొంత తగ్గాయి. అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ ముగిసే అవకాశం, ఈక్విటీ మార్కెట్ల పుంజుకోవడం వంటివి సేఫ్ హేవెన్ డిమాండ్‌ను తగ్గించాయి. అయినప్పటికీ ధరలు తమ సపోర్ట్ లెవల్స్ పైనే నిలిచాయి. అమెరికాలో బలహీన కార్మిక గణాంకాలు వడ్డీ రేట్ల కోతపై అంచనాలను పెంచాయి" అని తెలిపారు. భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే అంశాలు భారతదేశంలో బంగారం ధరలను ప్రభావితం చేసే ప్రధాన అంశాలు:అంతర్జాతీయ మార్కెట్ రేట్లు ఇంపోర్ట్ సుంకాలు పన్నులు డాలర్ మారకపు విలువల్లో మార్పులు ఇవి కలిపి ప్రతిరోజు దేశవ్యాప్తంగా బంగారం రేట్లు నిర్ణయిస్తాయి. భారతదేశంలో బంగారం 12/11/25) సాంస్కృతికంగా మరియు ఆర్థికంగా కీలకమైన ఆస్తి. పెళ్లిళ్లు, పండుగలు వంటి సందర్భాల్లో దానికి ప్రాధాన్యత ఉంది. మార్కెట్ పరిస్థితులు మారుతున్న క్రమంలో ఇన్వెస్టర్లు మరియు ట్రేడర్లు బంగారం ధరల మార్పులను దగ్గరగా గమనిస్తున్నారు. మారుతున్న ట్రెండ్స్‌కి అనుగుణంగా తాజా అప్‌డేట్స్ తెలుసుకోవడం అవసరం.

## వరద బాధిత కుటుంబాలకు 12.99 కోట్ల సాయం

>> మంజూరు చేసింది. సీఎం ప్రకటించిన ఇతర పరిహారాలుమొంథా తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో పరిహారాలను ప్రకటించారు: పంట నష్టం: ఎకరానికి రూ.10,000 చొప్పున పరిహారం. ప్రాణ నష్టం:మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు. పశు నష్టం: మరణించిన పశువుల యజమానులకు రూ.50,000 చొప్పున పరిహారం. ఇతర సాయం: నీట మునిగిన ఇంటికి రూ.15 వేలు, నిర్వాసితులైతే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే విషయాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయ జల అవార్డుల్లో తెలంగాణకు దేశంలో ఫస్ట్ ర్యాంక్

>> మున్సిపల్ విభాగంలో రాజమండ్రి (ఏపీ)కు 4వ స్థానం ఇదే విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్4వ స్థానం సాధించింది. పట్టణ ప్రాంతంలో వర్షపు నీటి సేకరణ, రీసైక్లింగ్ ప్లాంట్లు, అవగాహన కార్యక్రమాలు వంటి చర్యలతో రాజమండ్రి ఈ ర్యాంక్ పొందింది. రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు ప్రదానం ఈ నెల 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జల అవార్డులను విజేత రాష్ట్రాలు, సంస్థలకు ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించబడనుంది. తెలంగాణ ప్రతినిధి బృందం ఈ అవార్డును స్వీకరించనుంది. నిపుణులు పేర్కొంటూ చెప్పారు–వాతావరణ మార్పులు, కరువులు, అధిక వర్షపాతం వంటి పరిస్థితుల్లో నీటి వనరుల పరిరక్షణ దేశ భవిష్యత్తుకు కీలకమని. తెలంగాణ ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో భారీ ఎలక్ట్రానిక్ పరికరాల స్వాధీనం



హైదరాబాద్, నవంబర్12: శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం కావడం కలకలం రేపుతోంది. అబుదాబీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద అధికారులు దాదాపు రూ.3కోట్ల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో విమానాశ్రయం భద్రతా విభాగం అప్రమత్తమైంది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అబుదాబీ నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో సీఐఎస్ఎఫ్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి లగేజీ బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేయగా, పెద్ద సంఖ్యలో డ్రోన్లు, ఎలక్ట్రానిక్ స్మార్ట్ వాచ్‌లు, ఖరీదైన ఐఫోన్లు బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ వస్తువుల విలువ సుమారు రూ.3 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. నిందితులను సూర్య ప్రకాశ్, మహమ్మద్ జాంగిర్‌గా గుర్తించారు. ఇంత పెద్ద ఎత్తున ఎలక్ట్రానిక్ పరికరాలను ఎలాంటి పత్రాలు లేకుండా ఎందుకు తరలిస్తున్నారనే కోణంలో విమానాశ్రయ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వస్తువులను ఎక్కడికి తరలించడానికి ప్రయత్నించారు? దీని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే వివరాలను రాబట్టే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

## టర్కీలో నేలకూలిన విమానం.. 20 మంది దుర్మరణం




టర్కీ, నవంబర్ 12:ఇటీవల విమాన ప్రమాదాలు ఎక్కువైపోతున్నాయి. అహమ్మదాబాద్ లో విమానం కూలి, అనేకులు మరణించారు. ఈప్రమాదం తర్వాతకూడా పలు విమానప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో విమానప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు హడలిపోతున్నారు. తాజాగా టర్కీకిలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. టర్కీకి చెందిన సి 130 అనే మిలిటరీ విమానం 20 మంది సిబ్బందితో అజర్ బైజాన్ నుంచి స్వదేశానికి బయలుదేరింది. మార్గమధ్యంలో జార్జియాలోని సిగ్నాఘి ప్రాంతంలో ప్రమాదానికి గురై గింగిరాలు తిరుగుతూ నేల కూలిపోయింది. అజర్ బైజార్ నుంచి టర్కీవెళ్తున్న ఆ విమానం జార్జియా భూభాగంపై ఉండగా ప్రమాదానికి గురైంది. దీంతో జార్జియాలోనే అది కూలిపోయింది. ఆ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. 20 మంది మృత్యువాత పడ్డారు టర్కీకి చెందిన సి130 అనే మిలిటరీ విమానం 20మంది సిబ్బందితో అజర్ బైజాన్ నుంచి స్వదేశానికి బయలుదేరింది. మార్గమధ్యంలో జార్జియాలోని సిగ్నాఘిప్రాంతంలోప్రమాదానికిగురైనేలకూలిపోయింది. పొగ, మంటలు విమానాన్ని చుట్టుముట్టడంతో అందులో ఉన్న మొత్తం 20 మంది మరణించినట్టు సమాచారం. విమానం నేలకూలిన విషయాన్ని టర్కీ రక్షణశాఖ, జార్జియా అంతర్గత వ్యవహారాల శాఖ ధ్రువీకరించాయి. ఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా విమానంలో ఉన్న మొత్తం 20 మంది దుర్మరణం చెందినట్లు టర్కీ ప్రభుత్వం వెల్లడించింది.

# విదేశీ నిపుణులు మాకు అవసరం.. ట్రంప్ యూటర్న్



వాషింగ్టన్, నవంబర్12: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్ 1బి వీసా పథకంపై యూటర్న్ తీసుకున్నారు. ఇప్పటివరకు కఠిన చర్యలతో వ్యవహరించిన ట్రంప్, ఇప్పుడు ఆ పథకాన్ని సమర్థిస్తూ, అమెరికా కొన్నిరంగాల్లో విదేశీ ప్రతిభ అవసరమని స్పష్టం చేశారు. ఫాక్స్ న్యూస్ జర్నలిస్టు లారా ఇంగ్రహామ్ తో జరిగిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా అన్ని రంగాల్లో తగినంత ప్రతిభ కలిగి లేదు. కొన్ని ముఖ్యమైన రంగాల్లో మేధస్సు, నైపుణ్యం అవసరం ఉంది. ఆ ప్రతిభను ప్రపంచం నలుమూలల నుండి తీసుకురావాలని ట్రంప్ అన్నారు. దేశంలోకి ప్రతిభ అవసరం మనం దేశంలోకి ప్రతిభను కూడా తీసుకురావాలి. కొన్ని రంగాల్లో మనదేశంలో సరిపడ నైపుణ్యాలు లేరు. కాబట్టి ప్రపంచ ప్రతిభను ఆకర్షించడం తప్పనిసరి అని తెలిపారు. ఇది ట్రంప్ ఇప్పటి వరకు హెచ్1బి వీసావిధానంపై తీసుకున్న కఠిన చర్యలకు పూర్తి వ్యతిరేకంగాఉంది. గతంలో ఆయన పరిపాలన హెచ్1బి వీసాల మంజూరులో కఠినతను పెంచి, అనేక టెక్ కంపెనీలకు, విదేశీ నిపుణులకు అవరోధాలు సృష్టించింది. ముఖ్యంగా భారతీయ ఐటీ నిపుణులు, వైద్యులు, టెక్ రంగంలో పనిచేసే వేలాదిమంది హెచ్1బి వీసాహోల్డర్లు ఆనియంత్రణల వల్లఇబ్బందులుఎదుర్కొన్నారు. శిక్షణ లేకుండా కార్మికులను నియమించడం కష్టం అమెరికాలో తయారీ, రక్షణ రంగాలలో తగిన శిక్షణ లేకుండా స్థానిక కార్మికులను నియమించడం కష్టం అని ఆయన అన్నారు. దీర్ఘకాలిక నిరుద్యోగులలో చాలామంది సాంకేతిక రంగంలో పని చేయడానికి సరైన నైపుణ్యం కలిగి లేరని, కాబట్టి విదేశీ నిపుణులను ఆకర్షించడం అమెరికా అభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు.

## దేశంలోనే స్వచ్ఛతలో విశాఖ పోర్టు టాప్ ప్లేస్

విశాఖపట్నం, నవంబర్12:విశాఖపట్నం పోర్టు మరోసారి తన సత్తాను చాటుకుంది. దేశవ్యాప్తంగా నిర్వహించిన స్వచ్ఛత పఖ్వాడఅవార్డ్స్ కార్యక్రమంలో విశాఖ పోర్ట్ అథారిటీ పరిశ్రమల విభాగంలోమొదటిస్థానాన్ని దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్"కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది ఈ అవార్డులు ప్రకటిస్తుంటారు. ఈ ఏడాది కూడా భారీ పోటీ మధ్య విశాఖ పోర్టు అగ్రస్థానాన్ని సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. విశాఖ పోర్టు స్వచ్ఛతలో దేశంలో అగ్రస్థానంలో ముంబయిలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా విశాఖ పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత పట్ల విశాఖ పోర్టు ఎల్లప్పుడూ ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. స్వచ్ఛత మిషన్ కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడంవల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ స్వచ్ఛతఅవార్డు. పర్యావరణ సంరక్షణ, స్థిరమైనఓడరేవుకార్యకలాపాల్లో. విశాఖ పోర్టునాయకత్వాన్ని బలోపేతం చేసిందని అంగముత్తు పేర్కొన్నారు. ఉద్యోగులు, వ్యాపార భాగస్వాములు, పీపీపీ నిర్వాహకులు, కార్మిక సంఘాల




నాయకుల సహాయ, సహకారాలతో ఇలాంటి లక్ష్యాలు సాధిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్, చీఫ్ ఇంజినీర్ ఎస్ఎస్ఆర్‌సీ మూర్తి, సీఎంఈ రాంప్రసాద్, సీఎంఓ డాక్టర్ ఎస్ ఉషాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయం మూసివేత.. భక్తుల ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్11:వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆలయ అభివృద్ధి పనుల కారణంగా అధికారులు ప్రధాన ద్వారాన్ని ఇనుప రేకులతో మూసివేయడంతో, కార్తీక మాసంలో స్వామి దర్శనం లేక వేలాది మంది భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఆలయ పరిసరాల్లో పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దక్షిణ, ఉత్తర ప్రాకారాలు, నైవేద్యశాల, ఈవో కార్యాలయం కూల్చివేత తర్వాత తాజాగా ప్రధాన ద్వారం మూసివేయబడింది. ప్రస్తుతం అర్చకులు మాత్రమే ఆలయంలోకి వెళ్లి చతుష్కాల పూజలు నిర్వహిస్తున్నారు. దేవస్థానం ప్రాంగణం ఖాళీగా మారింది అయితే, కార్తీక మాసం లాంటి పవిత్ర సమయంలో ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం భక్తులను ఆగ్రహానికి గురిచేసింది. స్వామి దర్శనానికి వచ్చిన వారు ఆలయం ముందు ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్లపై కనిపిస్తున్న రాజన్నను చూసి మొక్కులు చేసుకుని వెనుదిరుగుతున్నారు. దీంతో దేవస్థానం ప్రాంగణం ఖాళీగా మారింది. అధికారులు తాత్కాలికంగా సమీపంలోని భీమేశ్వరాలయంలో దర్శన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కోడె మొక్కులు, ఆర్జిత సేవలు కూడా అక్కడే నిర్వహిస్తున్నారు. భక్తులు అయితే ఆలయం త్వరగా తిరిగి తెరవాలని, కనీసం పండుగ కాలంలోనైనా దర్శనానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.


## పవన్ కల్యాణ్ సాయం పట్ల బాధితురాలి కన్నీటి కృతజ్ఞత

విజయవాడ, నవంబర్12:జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథాన్ని మరోసారి చూపించారు. ఇటీవల చిత్తూరు జిల్లాలోని పలమనేరు సమీపంలో జరిగిన పర్యటనలో, తోపులాట కారణంగా గాయపడిన హేమావతి అనే మహిళకు పవన్ ప్రత్యేకంగా శుభాకాంక్షల లేఖ, కొండపల్లి బొమ్మలు పంపించారు. ఈ కానుకలను జనసేన జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ బాధితురాలి ఇంటికి వెళ్లి అందజేశారు. పవన్ కల్యాణ్ తనపట్ల చూపిన ఆదరణకు హేమావతి కృతజ్ఞతలుతెలుపుతూ, ఇలాంట పరామర్శ సాధారణ ప్రజలకుఎంతో ధైర్యాన్నిస్తుంది"అనిస్పందించారు. హేమావతికి స్వల్ప గాయమైందని ఈఘటన పై జనసేన స్పష్టతనిచ్చింది. వేలాది మంది పవన్‌ను చూసేందుకు తరలివచ్చిన సమయంలో తోపులాట



జరిగి హేమావతికి స్వల్ప గాయమైందని తెలిపింది. అయితే, వైసీపీ నేతలు ఈ సంఘటనను రాజకీయంగా వాడుకోవాలని ప్రయత్నిస్తున్నారని జనసేన నేతలు పేర్కొన్నారు. బాధితురాలికి రూ.10 వేల ఆర్థిక సాయం, నెలసరి అవసరాల సరఫరా అందించనున్నట్లు పార్టీ ప్రకటించింది.

## ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పెద్ద ఊరట లబ్ధిదారులకు శుభవార్త!




హైదరాబాద్, నవంబర్12:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికి సొంత ఇంటికలను సాకారం చేయాలనే లక్ష్యంతోఅమలు చేస్తున్నఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత వేగంగా ముందుకు సాగుతోంది. ఇప్పటివరకు 9,456 ఇళ్లు మంజూరు చేయగా, చాలాప్రాంతాల్లో నిర్మాణాలుపూర్తయ్యాయి. ఇక, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. నిబంధనల సడలింపు–లబ్ధిదారులకు ఊరట ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 400 నుండి 600 చదరపు అడుగుల విస్తీర్ణం తప్పనిసరిగా ఉండాలని షరతు ఉండేది. ఈ కారణంగా కొంతమంది లబ్ధిదారులు నిర్మాణ అనుమతులు పొందలేక ఇబ్బందులుఎదుర్కొన్నారు. ఇకపై ఆ నిబంధనలను ప్రభుత్వం సడలించింది. ఇప్పుడు కనీసం 400 చదరపు అడుగులు (44.4 చదరపు గజాలు) స్థలం ఉన్నా సరే, బి+1 (గ్రౌండ్ ప్లస్ వన్) పద్ధతిలో ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకోసం కొత్త గైడ్‌లైన్స్ విడుదలయ్యాయి. కొత్త మార్గదర్శకాలు ఇలా ఉన్నాయి ఇల్లు ఫ్రేమ్ నిర్మాణంలో ఉండాలి. ప్రతి ఇంటిలో తప్పనిసరిగా కిచెన్ మరియు మరుగుదొడ్డి ఉండాలి. చిన్న స్థలాల్లో కూడా బి+1 పద్ధతిలో ఇళ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చింది. కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలి. గ్రౌండ్ ఫ్లోర్ రూఫ్ పూర్తయ్యాక 1 లక్ష, ఫస్ట్ ఫ్లోర్‌కాలమ్స్ పూర్తయ్యాక మరో1లక్ష, గోడలుపూర్తయ్యాక 2 లక్షలు, నిర్మాణం పూర్తయిన తర్వాత ఇంకా 1 లక్ష విడుదల చేస్తారు. అనుమతులు తప్పనిసరి బి+1 పద్ధతిలో ఇల్లు నిర్మించాలనుకునే లబ్ధిదారులు ముందుగా గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఈఈ నుండి అనుమతి తీసుకోవాలి. ఆమోదం పొందిన తరువాతే నిర్మాణ పనులు ప్రారంభించవచ్చు.

## ఇదేనా బంగారు తెలంగా?: కవిత

హైదరాబాద్, నవంబర్11: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రాష్ట్రంలో ప్రజల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాని దుస్థితిలో ఉన్నాయని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ప్రజలకు స్పష్టమైన మార్పు తీసుకురాలేదని ఆమె విమర్శించారు. ఇదేనా బంగారు తెలంగా?"అని ప్రశ్నిస్తూ, నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రిలో కనీస సదుపాయాలు లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గర్భిణులకు సరైన చికిత్స అందకపోవడం, ఐసీయూలో ఒక్క బెడ్‌పై ఇద్దరు రోగులను ఉంచడం వంటి అంశాలు రాష్ట్ర ఆరోగ్య రంగం దుస్థితిని చూపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. రైతు సమస్యలపైకళ్లుమూసుకున్నారని కవిత మాట్లాడుతూ, నల్గొండ జిల్లాకు 12 ఏళ్లుగా కృష్ణా జలాలు సరిగా అందకపోవడం ప్రజలకు అన్యాయమని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలినా బాధ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రాజెక్టుల వద్ద నిర్వాసితుల కష్టాలు చూసి మనసు కలచివేస్తోందని చెప్పారు. రైతులు పండించిన పత్తిలో తేమ శాతం ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పాలకులు రైతు సమస్యలపై కళ్లుమూసుకున్నారని" ఆమె ఆరోపించారు. అరెస్టైన జాగృతి కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి ప్రజా హక్కుల కోసం పోరాడే సంస్థ.

## భూటాన్ నాలుగో రాజుతో ప్రధాని మోదీ భేటీ

>> భూటాన్ రాజుతో కలిసిదర్శించుకున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం కోసం ఈ అవశేషాలను భారత్ నుంచి పంపడం విశేషం. 1972 నుంచి 2006 వరకు భూటాన్‌ను పాలించిన జిగ్మే సింగ్యే వాంగ్‌చుక్, దేశ ఆధునికీకరణలో కీలక పాత్ర పోషించడంతో పాటు స్థూల జాతీయ సంతోషం అనే సిద్ధాంతంతో ప్రపంచ గుర్తింపు పొందారు.

## రైల్లో స్నానాకి వేడి నీళ్లు రెడీ



న్యూఢిల్లీ, నవంబర్12: ప్రతిరోజూ లక్షలాది మంది రైల్వే ప్రయాణం చేస్తారు. ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచేందుకు భారత రైల్వే తరచుగా కొత్త సౌకర్యాలను ప్రవేశపెడుతోంది. ఇప్పుడు శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రైల్లో ఎక్కువ దూరం ప్రయాణించే వారికి చలితో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా చలి కారణంగా స్నానం చేయలేకపోవడం చాలా మందికి అసౌకర్యంగా మారుతోంది. ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని రైల్వే శాఖ కొత్త నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ప్రయాణికులు రైలులోనే వేడినీటితో స్నానం చేసే సౌకర్యాన్ని పొందబోతున్నారు. ప్రత్యేకంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఈ సదుపాయం ప్రారంభించారు. ఢిల్లీ నుంచి కశ్మీర్ వెళ్లే వందేభారత్ రైల్లో ప్రయాణించే వారికి హాట్‌వాటర్ షవర్ సదుపాయం అందుబాటులో ఉంటుంది. ఫస్ట్‌ఏసీ ప్రయాణికులు ఈ సదుపాయాన్ని ఉచితంగా వినియోగించుకోవచ్చు. ఎలాంటి అదనపు ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ హాట్ షవర్ సదుపాయం ఇప్పటికే రాజధాని ఎక్స్‌ప్రెస్, దురంతో ఎక్స్‌ప్రెస్, అలాగే మరికొన్ని సూపర్‌ఫాస్ట్ రైళ్లలోని ఫస్ట్ ఏసీ కోచ్‌ల్లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నిర్ణయం ద్వారా చలికాలంలో దీర్ఘకాలిక రైలుప్రయాణాలు మరింత సౌకర్యవంతంగా మారనున్నాయి. రైళ్లు మొదట్లో టికెట్ రేట్లపై విమర్శలు ఎదుర్కొన్నాయి. అయినప్పటికీ, వేగవంతమైన ప్రయాణం కారణంగా ప్రయాణికులు విస్తృతంగా ఆదరిస్తున్నారు. మిగతా ట్రైన్లతో పోలిస్తే గమ్యస్థానాలకు త్వరగా చేరడం వీటి ప్రధాన ఆకర్షణగా మారింది.





# ఐ.టి కారిడార్లలో స్కైవాక్-మోనోరైల్ ప్రాజెక్ట్‌కి రంగం సిద్ధం



**హైదరాబాద్, నవంబర్12:** హైదరాబాద్ కారిడార్లలో ట్రాఫిక్ సమస్యను తగ్గించి,లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.మోనో రైలుకు అనుసంధానించేలా స్కైవాక్‌ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.ప్రైవేట్ బిల్డింగ్ యజమానుల అనుమతి తప్పనిసరిప్రతిపాదిత స్కైవాక్‌లు వాణిజ్య భవనాల మీదుగా లేదా సమీపంగా వెళ్లే అవకాశం ఉండటంతో,బిల్డింగ్ ఓనర్స్ అనుమతి తప్పనిసరిగా ఉంటుంది.ఈ క్రమంలో ఐటీ కారిడార్‌లోని ప్రముఖ కంపెనీలతో ప్రభుత్వం సంప్రదింపులు ప్రారంభించింది. ఫండింగ్ మోడల్ అమలు విధానం స్కైవాక్‌ల నిర్మాణానికఫండ్స్,మోనోరైల్ ప్రాజెక్ట్‌కు మోడల్ ద్వారా నిధులు సమీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ ప్రాజెక్ట్‌పై తుది ఆమోదం త్వరలోనే దిలీ రేవంత్ రెడ్డి నుంచి వచ్చే అవకాశం.స్కైవాక్-మోనోరైల్ ప్రాజెక్ట్‌లు అమలులోకివస్తే,హైదరాబాద్ కారిడార్లలోట్రాఫిక్ భారాన్నిగణనీయంగాతగ్గించడంతోపాటు,ఉద్యోగ ుల రాకపోకలకు సౌలభ్యం కలగనుంది.



# ఈ నెల 14 నుంచి సదరం స్లాట్ బుకింగ్

**విజయవాడ, నవంబర్12:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దివ్యాంగులకు ప్రభుత్వం శుభవార్త అందించింది.వారి వైకల్య నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ ప్రక్రియను ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు అధికారులు ప్రకటించారు.నవంబర్, డిసెంబర్ నెలలకు స్లాట్లు అందుబాటులో ఉంటాయని, గ్రామ, వార్డు సచివాలయాల్లో బుక్ చేసుకోవాలని సూచించారు. ఆయా తేదీల్లో నిర్దేశించిన జిల్లా, బోధనాస్పత్రులకు వెళ్లి వైద్య పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుంది. సదరం సర్టిఫికెట్ల ఆధారంగానే పెన్షన్లకు అర్హత సాధిస్తారు.

# కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



**హైదరాబాద్, నవంబర్12:**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరోసారి వివాదంలో చిక్కుకున్నారు.నిన్న యూసుఫ్‌గూడలో జరిగిన ఘటనలో ఆయన తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్‌లోకి బలవంతంగా చొరబడినట్లు ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనపై స్పందించిన మధురానగర్ పోలీసులు,కౌశిక్ రెడ్డి పైట్రెస్పాస్, న్యూసెన్స్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.పోలీసులు ప్రాథమికవిచారణలో,ఆయన చర్యలు ఉద్రిక్తతలకు దారి తీసే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు.ఘటనపై రాజకీయ వేడి ఈ కేసుతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. కాంగ్రెస్, తీరిశి నేతలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించి,నేతల ప్రవర్తన ప్రజాస్వామ్య వ్యతిరేకం అని విమర్శించారు.మరోవైపు వర్గాలు మాత్రం కౌశిక్‌పై కుట్ర జరుగుతోంది" అని ఆరోపిస్తున్నాయి.పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసిన వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. ఘటన స్థలంలో ఉన్న వీడియో ఫుటేజీలు,సీసీటీవీ రికార్డులను సేకరించి పరిశీలిస్తున్నారు. అవసరమైతే కౌశిక్ రెడ్డిని విచారణకు పిలుస్తామని అధికారులు తెలిపారు. ఉపఎన్నిక పోలింగ్ తర్వాత ఈ ఘటన చోటు చేసుకోవడంతో,జూబ్లీహిల్స్ లో రాజకీయ వాతావరణం పూర్తిగా మారిపోయింది.ఫలితాల కంటే ముందు ఈ కేసు ఎన్నికల వాతావరణంపై ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.ప్రచారంలో చివరి దశలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి వచ్చిన సానుకూలత,బీఆర్ఎస్ అభ్యర్థిమాగంటిసునీతకు ఎదురైన యాంటీ ఇన్‌కంబెన్సీ ప్రభావం ఈ ఫలితాలపై ప్రభావం చూపినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఎంతవరకు వాస్తవం అవుతాయో తెలుసుకోవాలంటే ఇప్పుడు జూబ్లీహిల్స్ ఓట్ల లెక్కింపు రోజుకే అందరి దృష్టి సారించింది.

# కోహ్లీ, రోహిత్‌లకు బీసీసీఐ కొత్త నిబంధనలు




**న్యూఢిల్లీ, నవంబర్ 12:**టీమిండియా క్రికెట్‌లో సీనియర్ స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ,రోహిత్ శర్మల వన్డే భవిష్యత్తుపై నెలలుగా జరుగుతున్న చర్చకు ఎట్టకేలకు బీసీసీఐ క్లారిటీ ఇచ్చింది.వన్డే జట్టులో కొనసాగాలంటే దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనడం తప్పనిసరి అని బోర్డు స్పష్టంగా తెలిపింది.టెస్టులు,టీ20ల నుంచి దూరమవుతూ ప్రస్తుతం 50 ఓవర్ల ఫార్మాట్‌కే పరిమితమైన రోహిత్, కోహ్లీలు వన్డే క్రికెట్‌లో కొనసాగుతారా లేదా అన్న చర్చలు ఇటీవల బాగా హాట్‌టాపిక్‌గా మారాయి.ముఖ్యంగా టీమిండియా కొత్త తరం ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనలు ఇస్తుండటంతో బోర్డు యువతకు అవకాశం ఇవ్వాలన్న ఆలోచనలో ఉందని వార్తలు వచ్చాయి.అయితే సీనియర్ల ఫిట్‌నెస్, ప్రదర్శనను నిర్ధారించుకునే ఉద్దేశ్యంతో బీసీసీఐ ఈ కొత్త నిబంధనను విధించింది. దక్షిణాఫ్రికాతో వన్డే సిరీస్‌కు జట్టు ఎంపిక జరగనున్న నేపథ్యంలో ఈ విషయం ప్రాధాన్యత సంతరించుకుంది.డిసెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్న విజయ్ హజారే ట్రోఫీలో వీరిద్దరూ ఆడాలని బోర్డు సూచించినట్లు సమాచారం.ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం బీసీసీఐ ఆదేశాలకు రోహిత్ శర్మ సానుకూలంగా స్పందించాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఆడేందుకు తాను అందుబాటులో ఉంటానని ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు సమాచారం ఇచ్చాడు. అయితే,విరాట్ కోహ్లీ మాత్రం తన లభ్యతపై ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు."భారత జట్టుకు ఆడాలనుకుంటే దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనాల్సిందేనని బోర్డు, జట్టు యాజమాన్యం వారిద్దరికీ తెలియజేశాయి. రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయినందున, ఫిట్‌గా ఉండేందుకు ఇది తప్పనిసరి" అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి వెల్లడించినట్లు ఆ కథనంలో పేర్కొన్నారు.బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో ఓటమి తర్వాత రోహిత్ శర్మ నిబద్ధత ఎంతలా ఉందంటే, నవంబర్ 26న ప్రారంభమయ్యే సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నమెంట్‌లో ఆడేందుకు కూడా తాను సిద్ధమేనని ఎంసీఏకు తెలిపాడని సమాచారం.గతంలో బోర్డర్‌గవాస్కర్ ట్రోఫీలో ఓటమి తర్వాత కూడా బీసీసీఐ ఇలాంటి ఆదేశాలే జారీ చేయగా,కోహ్లీ,రోహిత్ చెరొక రంజీ మ్యాచ్ ఆడారు.ఇప్పుడు 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని మరోసారి అదే విధానాన్ని బోర్డు అమలు చేస్తోంది.ఆటగాళ్లు అందుబాటులో ఉన్నప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడటం చాలా ముఖ్యమని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఇటీవలే పునరుద్ఘాటించారు.సుదీర్ఘ విరామంతర్వాతఆటలో పదను తగ్గకుండా ఉండేందుకు ఇది ఏకైక మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు.

# జానీ మాస్టర్‌పై చిన్మయి ఫైర్



**టాలీవుడ్, నవంబర్12:**సినీ గాయని,డబ్బింగ్ ఆర్టిస్ట్,సామాజిక కార్యకర్తగా పేరుగాంచిన చిన్మయి శ్రీపాద మరోసారి ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పై సంచలన ఆరోపణలు చేశారు.మైనర్ బాలికపై లైంగిక వేధింపుల కేసులో జానీ తన పరిచయాలు,పలుకుబడి వలన తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని చిన్మయి ఆవేదన వ్యక్తం చేశారు.తీవ్ర స్థాయిలో స్పందించారు ఈ విషయమై ఆమె సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘమైన పోస్ట్ పెట్టి, సినీ పరిశ్రమలో జరుగుతున్న ఈ విధమైన సంఘటనలపై తీవ్ర స్థాయిలో స్పందించారు.జానీ మాస్టర్ కేసు చాలా క్లిష్టమైనదని,కొందరు దీన్ని ఇద్దరి సమ్మతితో జరిగిన అంశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చిన్మయి ఆరోపించారు.ఒక మేజర్ అయిన వ్యక్తి మైనర్ బాలికను లోబరుచుకున్నప్పుడు అది కచ్చితంగా మేజర్‌దే తప్పవుతుంది.బాధితురాలు సహకరించనప్పుడు బెదిరించి లొంగదీసుకోవడం దారుణం"అని ఆమె పేర్కొన్నారు.ఈ విషయంపై తాను మాట్లాడిన ప్రతిసారి జానీ మాస్టర్ భార్య తనకు ఫోన్ చేసి మాట్లాడవద్దని చెబుతోందని చిన్మయి వెల్లడించారు.తమ నిర్దోషిత్వాన్ని నిరూపించే ఆధారాలు ఉన్నాయని ఆమె అంటున్నారని తెలిపారు. ఇండస్ట్రీలో ఉన్న పలుకుబడి కారణంగా జానీ మాస్టర్ ఈకేసు నుంచితప్పించుకోవాలనిచూస్తున్నారనివిమర్శించారు.ఒకవేళ కోర్టు తీర్పు వారికి అనుకూలంగా వస్తే, ఇక అవార్డుల మీద అవార్డులు వస్తాయని, అతన్ని విమర్శించిన వారే అతని నిర్దోషిత్వం గురించి గొప్పగా మాట్లాడతారని ఎద్దేవా చేశారు.మైనర్ బాలికలతో శృంగారాన్ని థ్రిల్‌గా భావించే మహానుభావులకు ఈ అంశం మరింత ఉపకరిస్తుంది. భారీ స్థాయిలో విజయోత్సవాలు జరుపుకోవచ్చు. మైనర్లను వేధించి ఎలా తప్పించుకోవాలో వారికి కచ్చితంగా తెలుస్తుంది" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఏదేమైనా,ఆ బాధితురాలైన అమ్మాయి విజయం సాధించాలని తాను ప్రార్థిస్తున్నానని చిన్మయి తెలిపారు.నిందితుడికి శిక్ష పడి,ఆమెకు న్యాయం జరగాలని ఆశిస్తున్నట్లు తన పోస్టులో ముగించారు.

# ఐదు రోజుల కార్తికమాసం స్పెషల్ ప్యాకేజ్




**హైదరాబాద్, నవంబర్12:**కార్తికమాసం హిందువుల దృష్టిలో అత్యంత పవిత్రమైన నెలగా పరిగణించబడుతుంది. ఈ మాసంలో దేవాలయాలు శివనామస్మరణతో మారుమోగుతుంటాయి.భక్తులు శివుడికి ప్రత్యేక పూజలు,దీపారాధనలు చేస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తారు.ఈ నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీలను ప్రకటించింది. పుణ్యక్షేత్రాలను సులభంగా దర్శించుకునేలా ఐదు రోజుల యాత్రా ప్రణాళికను సిద్ధం చేసింది.ఈ టూర్‌లో భాగంగా తమిళనాడులోని ప్రసిద్ధ అరుణాచలేశ్వర స్వామి ఆలయాన్ని కూడా దర్శించుకునే అవకాశం ఉంటుంది.తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిమంది భక్తులు ఈ పవిత్రక్షేత్రానికి తరలివెళ్తుండడంతో,తక్కువ వ్యయంతో సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఆర్టీసీ ఈ టూర్‌ను ప్రారంభించింది.భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుండి ఈ నెల 18వ తేదీ రాత్రి 8 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరనుంది.40 మంది భక్తులు ఈ ప్రయాణంలో పాల్గొనవచ్చు.ఐదు రోజుల ఈ యాత్రకు ఒక్కో వ్యక్తికి 5,300గా చార్జ్ నిర్ణయించారు.మరిన్ని వివరాల కోసం 97019 67519 లేదా 99592 26707 నంబర్లను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.అరుణాచల యాత్రతో పాటు అరుణాచల యాత్రతో పాటు,విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం,పిఠాపురంలోని పురహూతికాదేవిఆలయం,సామర్లకోటకుమారరామ భీమేశ్వరఆలయం,రాజమండ్రిఘాట్ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల దర్శనానికి కూడా ప్రత్యేక సేవలను నడపనున్నట్లు ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.అలాగే అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ దర్శనానికి ఈ నెల 12వ తేదీ రాత్రి 9 గంటలకు భూపాలపల్లి నుంచి మరో ప్రత్యేక బస్సు సర్వీస్ కూడా నడపనున్నారు.ఈ యాత్రకు ఒక్కో భక్తుని టికెట్ ధర 2,300గా నిర్ణయించారు.మూడు రోజుల పాటు వైజాగ్ టూర్ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు.

# పేలుడు బాధితులను పరామర్శించిన మోడీ



**న్యూఢిల్లీ, నవంబర్ 12:**ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఘోర పేలుడు దేశవ్యాప్తంగా కలకలం రేపింది.ఈ ఘటనలో పన్నెండు మంది మరణించగా,మరో ఇరవై మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిని తక్షణమే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రధానినరేంద్రమోదీ స్వయంగా ఆస్పత్రికివెళ్లి బాధితులనుపరామర్శించారు. ప్రతి ఒక్కరి పరిస్థితిని వైద్యుల ద్వారా తెలుసుకుని,అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు తక్షణమే అందించాలని సూచించారు.బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఢిల్లీ పోలీసులు తెలిపారు.పేలుడు కారణాలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు.మరోవైపు,గాయపడిన వారికి ఆర్థిక సహాయం ప్రకటించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# చంద్రబాబు ఫార్ములాతో కాంగ్రెస్ కీ అవకాశం



**హైదరాబాద్, నవంబర్12:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ ఇప్పటికే స్పష్టత ఇచ్చాయి.తుది ఫలితంపై రాజకీయ పార్టీల్లోనూ పూర్తి అవగాహన ఏర్పడింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నియోజకవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని,అభ్యర్థి ఎంపిక నుండి ప్రచార వ్యూహాల వరకుస్వయంగా పర్యవేక్షించారు.బీఆర్ఎస్ బలాలు, బలహీనతలను విశ్లేషించి వాటిని తనకు అనుకూలంగా మలుచుకున్నారు.ఇదేసమయంలో ఎంఐఎం సహకారంతో తన వ్యూహాన్ని మరింత బలపరిచారు.రేవంత్ రెడ్డి వ్యూహం నంద్యాల ఫార్ములా మళ్లీ ఈసారి రేవంత్ అమలు చేసిన ఫార్ములా, 2017లో ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఉప ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన వ్యూహానికి సమానంగా ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. నంద్యాల ఎన్నికల్లో చంద్రబాబు తన కేబినెట్ మొత్తాన్ని రంగంలోకి దించి, సామాజిక వర్గాల వారీగా నేతలను నియమించి, ప్రతి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఆ మోడల్‌ను రేవంత్ కూడా జూబ్లీహిల్స్‌లో అనుసరించినట్లు కనిపిస్తోంది.జూబ్లీహిల్స్ గెలుపు రేవంత్‌కు రాజకీయంగా అత్యంత అవసరం. ఈ విజయంతో తన రెండేళ్ల పాలనకు ప్రజల మద్దతు లభించిందని నిరూపించుకునే అవకాశం ఉంది. గెలుపు తేడా వస్తే, ప్రభుత్వం పట్ల విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది. మరోవైపు బీఆర్ఎస్ కూడా ఈ ఉప ఎన్నికలో గెలుపు సాధించేందుకు అన్ని శక్తులు వినియోగించింది. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల దృష్ట్యా ఈ పోటీ మూడూ ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది.రేవంత్‌కు జూబ్లీహిల్స్ గెలుపు ప్రతిష్ఠాత్మకం రేవంత్,జూబ్లీహిల్స్‌లో మంత్రులను,స్థానిక నేతలను పూర్తి స్థాయిలో రంగంలోకి దింపి,ప్రతి వార్డుకు ప్రత్యేక ఇన్‌చార్జ్‌లను నియమించారు.సామాజిక వర్గాల వారీగా ఓటర్లను ఆకర్షించేందుకు కొత్త హామీలు ఇచ్చారు.చివరి రెండు రోజుల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించడం వల్ల పోలింగ్ సరళి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం,తుది ఫలితం కూడా కాంగ్రెస్ వైపే ఉండే అవకాశం ఉంది.ఈ గెలుపు ద్వారా రేవంత్,రాబోయే స్థానిక సంస్థలు మరియు గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల కోసం మరింత బలమైన స్థితిలోకి రావచ్చు.అదే సమయంలో పార్టీలో,ప్రభుత్వంలో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకునే అవకాశం కూడా ఈ ఫలితంతో ఏర్పడనుంది.మొదటిసారిగా డ్రోన్లను ఉపయోగించి కేంద్రాల సమీక్ష చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్లను అమలు చేస్తున్నారు.




# తొక్కిసలాట ప్రభావం.. ఆర్ సిబి సంచలన నిర్ణయం!

**బెంగళూరు, నవంబర్12:**బెంగళూరులో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర జట్టు ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.వచ్చే ఏడాది జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్‌లో తమ హోమ్ మ్యాచులను చిన్నస్వామి స్టేడియంలో కాకుండా వేరే ప్రదేశంలో ఆడాలని నిర్ణయించుకున్నట్లు క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయం అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది.పుణే కొత్త హోమ్ గ్రౌండ్‌గా?సమాచారం ప్రకారం,మేనేజ్‌మెంట్ మహారాష్ట్రలోని పుణే స్టేడియాన్ని తమ ప్రత్యామ్నాయ హోమ్ గ్రౌండ్‌గా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. చిన్నస్వామి స్టేడియంలో ఇటీవల జరిగిన రద్దీ ఘటనలు,సేఫ్టీ ఇష్యూల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం.అభిమానులకు ఈ నిర్ణయం పెద్ద నిరాశను కలిగించింది.సంవత్సరాలుగా చిన్నస్వామి స్టేడియంలో తమ అభిమాన జట్టును ప్రోత్సహిస్తూ వచ్చిన అభిమానులు,పుణేలో మ్యాచ్‌లు జరగడం వల్ల ఆ అవకాశం కోల్పోతున్నారు.ఆర్థిక పరంగా కూడా ప్రభావం చిన్నస్వామి స్టేడియంలో జరిగే ప్రతి మ్యాచ్ ద్వారా స్థానిక వ్యాపారాలు,హోటళ్లు, ట్రాన్స్‌పోర్ట్ రంగాలు భారీగా లాభపడుతుంటాయి.హోమ్ మ్యాచులు పుణేకు మారితే, బెంగళూరు నగరానికి ఆర్థిక పరంగా నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

# ఇతర దేశాలను కలిపే రైల్వే నెట్ వర్క్




**న్యూఢిల్లీ, నవంబర్ 12:**యూరప్ ఇప్పుడు ట్రాన్స్ యూరోపియన్ ట్రాన్స్ పోర్ట్ (టెన్‌టి) అనే హైస్పీడ్ నెట్‌వర్క్ కోసం సిద్ధమవుతోంది. ఇది ఖండం అంతటా ప్రజలు ప్రయాణించే విధానాన్ని మారుస్తుంది.యూరోపియన్ కమిషన్ ప్రణాళిక రైలుపట్టాలకే పరిమితం కాదు.మొత్తం ప్రణాళిక రైలు,రోడ్డు,వాయు,ఓడరేవులను ఏకీకృత చట్రంలోకి అనుసంధానించడానికి ప్రయత్నిస్తుంది.హైస్పీడ్ రైలు నెట్ వర్క్ కీలకం.కమిషన్ అనేక దేశాలను గంటకు 250 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే రైళ్లతో కలుపుతోంది.అంటే ఈ రైళ్లు కేవలం నాలుగు గంటల్లోనే వెయ్యి కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తాయి.2040 నాటికి ఖండంలోని చాలా దేశాలమధ్య రైళ్ల వేగాన్ని దాదాపు రెట్టింపు చేయాలని యూరోపియన్ కమిషన్ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రాజెక్టు ఖర్చు ఇంకాచర్చలోనే ఉంది.ట్రాన్స్-యూరోపియన్ ట్రాన్స్ పోర్ట్ నెట్ వర్క్ బెర్లిన్,కోపెన్హాగన్,సోఫియా,ఏథెన్స్,పారిస్,లిస్బన్,ప్రేగ్,రోమ్ వంటి ప్రధాన యూరోపియన్ నగరాల మధ్య రైలు ప్రయాణాన్ని గణనీయంగా వేగవంతం చేస్తుంది. ఈ ప్రాజెక్టు ఖర్చు ఇంకా చర్చలోనే ఉంది. కానీ ఈ నెట్వర్క్ ప్రయాణికులకు చౌకైన,మరింత సౌకర్యవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.ప్రస్తుతం బెర్లిన్ నుండి కోపెన్ హాగన్ కు ప్రయాణించడానికి దాదాపు 7గంటలు పడుతుండగా, ఈ కొత్త వ్యవస్థ 2030 నాటికి ప్రయాణాన్ని కేవలం 4 గంటలకు తగ్గిస్తుంది. అదేవిధంగా సోఫియా నుండి ఏథెన్స్ కు ప్రస్తుతం 14గంటలు పట్టే ప్రయాణం 2035 నాటికి 6గంటలు పడుతుంది.మీరు ప్రేగ్ నుంచి రోమ్కు ప్రయాణిస్తే ఈ అద్భుతమైన ప్రయాణం కేవలం 10గంటలకు తగ్గుతుంది.

# విడాకుల వార్తల పై శర్వానంద్ క్లారిటీ!



**టాలీవుడ్, నవంబర్12:**టాలీవుడ్ లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోగా గుర్తింపు పొందిన శర్వానంద్ ఇటీవలి కాలంలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలతో హాట్ టాపిక్ గా మారాడు. ఆయన భార్య రక్షితతో విడాకులు తీసుకోబోతున్నారనే ప్రచారం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యింది.అభిమానులు,సినీ వర్గాల్లో దీనిపై చర్చలు నడుస్తున్న నేపథ్యంలో,తాజాగా ఓ ఇంటర్వ్యూలో శర్వానంద్ చేసిన వ్యాఖ్యలు ఈ రూమర్స్‌కి చెక్ పెట్టినట్లయ్యాయి.ఇంటర్వ్యూలో మాట్లాడిన శర్వా,తన కుటుంబం,ఆరోగ్యం,జీవన విధానం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.తండ్రి అయ్యాకే నాకు జీవితంలో పెద్ద మార్పు వచ్చింది.అంతకుముందు వర్కౌట్స్ అంటే అంత ఆసక్తి ఉండేది కాదు. కానీ ఇప్పుడు నా కుటుంబం కోసం,నా బిడ్డ కోసం ఆరోగ్యంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నా" అని ఆయన పేర్కొన్నారు.2019లో యాక్సిడెంట్ తర్వాత తన బరువు 92కి పెరిగిందని,కష్టపడి 22 తగ్గానన్నారు.ఈ మాటలతో ఆయన విడాకుల వార్తల పై శర్వానంద్ క్లారిటీ ఇచ్చినట్టుగా అనిపించింది.

# స్పిరిట్‌లో చిరంజీవి నటిస్తున్నారన్న వార్తలపై సందీప్ వంగా ఏమన్నారంటే?



**టాలీవుడ్, నవంబర్12:**పాన్ ఇండియా స్టార్ ప్రభాస్,సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ స్పిరిట్ సినిమా పై,ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి.అర్జున్ రెడ్డి,కబీర్ సింగ్,యానిమల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించిన సందీప్ వంగా,ఇప్పుడు ప్రభాస్‌తో కలిసి మరొక పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే ఈ సినిమా టైటిల్, అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లు చూసిన అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ప్రభాస్ కొత్త లుక్,యాక్షన్ డోస్,కథాంశం పట్ల ఆసక్తి పెరిగిపోతోంది. అయితే, కొంతకాలంగా సోషల్ మీడియాలో మెగాస్టార్ చిరంజీవి కూడా స్పిరిట్ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నారట" అనే వార్తలు వైరల్‌గా మారాయి. ఈ రూమర్స్ ఫ్యాన్స్ మధ్య చర్చకు దారి తీశాయి.ముఖ్యంగా మెగా అభిమానులు, ప్రభాస్ అభిమానులు ఈ కాంబినేషన్ నిజం కావాలని ఆశపడ్డారు.అయితే,ఈ వార్తలపై స్వయంగా దర్శకుడు సందీప్ వంగా స్పందిస్తూ అన్ని సందేహాలకు తెరదించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఈ పుకార్లపై స్పష్టత ఇచ్చారు.స్పిరిట్ సినిమాలో చిరంజీవి గారు నటిస్తున్నారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు.ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దు. అయితే, నేను ఆయనకు పెద్ద అభిమానిని.భవిష్యత్తులో మెగాస్టార్‌తో తప్పకుండా ఓసినిమా చేస్తాను.కానీఅదిస్పిరిట్‌మాత్రంకాదు"అనిఆయనతేల్చిచెప్పారు.దీంతో ఈ క్రేజీ కాంబినేషన్‌ను తెరపై చూడాలనుకున్న మెగా అభిమానుల్లో కొంత నిరాశ వ్యక్తమవుతోంది.